**డొంగలమర్రి జంక్షన్లో రాయుడ్ని దించేసి బస్సు తుర్రుమంటూ ముందుకి దూకింది. బస్సు దిగిన రెండు నిముషాలదాకా రాయుడు మనిషి కాలేకపోయాడు.**

వెధవ బస్సు—పొద్దుండగనే చేరుకోవాల్సిన దిక్కుమాలిన బస్సు. బొమ్మాళీ సంత ధర్మమాని గంటన్నరకి పైగా ఆలస్యమయింది.

అసలే చీకటి రాత్రులు.

దానికి తగ్గట్టు వననవళ్ళ సీజన్ - ఎలుగ్గొడ్లు విరగబడి తిరిగే రోజులు!

ఊరు దగ్గరా, దాపా!! రెండు క్రోసులు దూరం ఇక్కడ్నుంచి. సమయానికి చేతిలో టార్చి లైటన్నా ఉండి ఏడవలేదు.

చీకటికి అలవాటుపడ్డ రాయుడి కళ్ళు తోడుకోసం నిశితంగా వెతికేయి. దరిదాపుల్లో ఎక్కడా నరమానవుడి జాడలేదు.

దగ్గర్లోనే ఎక్కడో గబ్బిలాలు కిచకిచ మంటున్నాయి.

వసుగుళుతోర్రల్లోంచి దూసుకొస్తున్న పిల్లగాలి నిశ్శబ్దంలో నక్కకూతలా వెన్ను జలదరించేస్తోంది.

ఆకాశంలో చుక్కలు మిణుకు మిణుకు మంటూ వెక్కిరిస్తున్నాయి తన ఒంటరితనాన్ని గుర్తుచేస్తూ.

రాయుడు అసహనంగా అటూ ఇటూ చూసి నింపాదిగా చుట్ట వెలిగించుకున్నాడు.

మొండిధైర్యంతో పల్లెకేసి నడక సాగించాడు.

* * *

రైలుకట్ట దాటి నడుస్తూ నడుస్తూ కంచారం చెరువొడ్డున అమ్మోరి వేపచెట్టుకి కూతవేటుదూరంలో తటాలున ఆగిపోయాడు నాయుడు.

ఎన్నడూ లేనిది ఎందుకో భయం వేస్తోంది చీకట్లో.

రోమాలు నిలబడ్డాయి.

వేపచెట్టు ఆకులు గాలికి గలగలా లాడుతూ దెయ్యాల ఘోష వినిపిస్తున్నాయి.

గురవడ్ని పందేల బస్సుకి రమ్మని చెప్పినా ఎందుకనో రాలేదు.




పట్టణంలో అనుకోకుండా ఆలస్యమయింది.

ప్రెసిడెంట్ ఒక పట్టాన వదిలే మనిషికాదు. "ఎల్లాగానిలే తొందరేంటి? మళ్ళీ నేను హైద్రాబాద్ ఎల్లిపోవాలంటే పదే రోజుల్దాకా కలవడం కుదర్దు...." అంటూ తోమి తోమి వదిలేశాడు.

అయినా ఇదేం క్రొత్త త్రోవ గనుకనా!

ముప్పై ఏళ్ళయి నారానికో ముమ్మాటైనా తన కాళ్ళ క్రింద నలిగే త్రోవే!

అటు శ్రీకాకుళం పోవాలన్నా. ఇటు నరసంపురం పోవాలన్నా పల్లె నుంచి రెండు క్రోసులూ ఈ పొలం గట్లమ్మటే నడవాలి

అలవాటైన త్రోవే అయినా చీకట్లో నడిచిపోవాలంటే ఎందుకింత భయం వేస్తోందో!

ఈ భయం ఎక్కడ్నుంచి పుట్టుకొచ్చిందీ — చీకట్లోంచే గామా!!

చీకటి బ్రతుక్కి అలవాటైన తన లాటోడిక్కూడా చీకటి భయం తప్పడంలేదు.

నాయుడు చీకటిని చీలుస్తూ చుట్టూ చూస్తున్నాడు.

దూరంగా దొంగలమర్రి జంక్షన్ కాడ అటునుంచి వచ్చే బస్సేదో ఆగినట్టుంది. ఎవరో దిగినట్టున్నారు.

ఎవరో - తన ప్రాణానికి ఎవరైతేనేం దేవుడు పంపించినట్టు.

అదిగో. చీకట్లో నిప్పురవ్వ వెలుగుతూ ముందుకి. తనవైపే నడుచుకొస్తోంది.

మరెంత - అదిగో ఇదిగోనంటూ పది నిమిషాలు.

ఆ ఒక్క మనిషే చాలు - ఈ రెండు క్రోసుల దూరం చెరిపెయ్యడానికి.

నాయుడు నిరీక్షిస్తూ అక్కడే నిలబడిపోయాడు.

* * * *

అదో దిక్కుమాలిన పల్లెటూరు.

స్వతంత్రం వచ్చి ముప్ఫై నాలుగేళ్లు దాటినా నాగరికతకు దూరంగా స్తబ్దంగా కాలంతో పాటు కదిలిపోతోంది ఏ ప్రయోజనమూ లేకుండానే.

ఆ ఊరికి తార్రోడ్డు కాదుకదా కనీసం కంకర్రోడు కూడా లేదు. అంచేత 'గ్రామానికో బస్సు' అక్కడ వర్తించదు.

ఆ ఊళ్ళో ఆస్పత్రి లేదు. ఎలక్ట్రి దీపాల్లేవు. ఎలిమెంటరీ స్కూలు బిల్డింగ్ లేదు.

అయితే అన్ని గ్రామాలకిలానే అక్కడ రెండు వర్గాలున్నాయి.

ఆ వర్గాలమధ్య పోరాటం అవిచ్ఛిన్నంగా కొనసాగుతూంది.

ఏ రాయి అయితేనేం పళ్ళూడ గొట్టుకునేందుకు అన్నట్టు ఈ వర్గపోరాటాలమధ్య నలిగేది కూలీ. నాలీ. బీదా. బిక్కాలే.

రాయుడో వర్గానికి. నాయుడో వర్గానికి మూల విరాట్టులు.


తరతమ గుణంగా చిల్లరదేవుళ్ళు గణ నాయకులు.

తార్రోడ్డు వేద్దామని రాయుడు ముచ్చటపడినప్పుడు తన సర్వశక్తులు క్రోడీకరించి అదికాకుండా అడ్డుచేయించాడు నాయుడు.

కరెంటు దీపాలు వేయిద్దామని నాయుడు ఉబలాటపడ్డప్పుడు సైంధవుడిలా అడ్డు పడ్డాడు రాయుడు.

ఆస్పత్రి. స్కూలు. పోస్టాఫీస్. హెల్త్ సెంటరు

# ముసుగులో మనిషి




## కన్నెపల్లి చలమయ్యశాస్త్రి

అన్నీ ఇలానే వాళ్ళ పోటీలో నలిగి భ్రూణ హత్య కావించ బడ్డాయి.

నాలుగు మైళ్ళ దూరానున్న ట్రంక్ రోడ్ వరకూ కదలి వస్తేనేగాని బయటి ప్రపంచం తెలీనంత చీకట్లో మ్రగ్గిపోతుందా పల్లె.

మదించిన రెండు ఎనుబోతుల కుమ్ములాటలో కర్కశంగా నలిగిపోతున్న లేగ దూడల ఆక్రందన బయటి ప్రపంచానికి వినిపించదు.

అథవా వినిపించినా, ఆదుకునే సాహసం ఎవరిలోనూ లేదు.

రాయుడు, నాయుడు ఒకరినొకరు కనులారా చూసుకొని నేటికి అయిదేళ్లు పైబడింది. అప్పుడెప్పుడో- కంచి కామకోటి జగద్గురువులు పాదయాత్ర చేస్తూ ఆ ట్రంక్ రోడ్డమ్మట తరలి పోతున్నప్పుడు అటు రాయుడు, ఇటు నాయుడు తమ తమ మంది మార్బలాలతో అనుయాయులతో శంకరాచార్యులవారి ఆశీస్సుల కోసం ఎదురు చూసినప్పుడు కాబోలు ఒకరి నొకరు చూసుకున్నారు— ఎర్రగా, గుర్రుగా!

ఆ తర్వాత??

* * *

విప్పురవ్వ దగ్గరయింది.

సన్నని వెలుగులో, తెల్లని దుస్తుల్లో మంచు బొమ్మలా కదుల్తున్నాడు రాయుడు.

అతని రాకకోసం ఎదురు చూస్తున్నాడు నాయుడు.

భగవంతుని లీలలు చిత్రమైనవి. మనిషి ఊహాకందనివి.

చదరంగంలో పావులన్నీ చచ్చినప్పుడు బావురుమంటూ మిగిలిన శత్రుపక్షం రాజుల్లా రాయుడు నాయుడు ఈ కారు చీకటి నడుమ అనూహ్యంగా కల్సుకుంటున్నారు.

# శ్రీ పార్వతీపుత్ర!


అల్ప కార్యమె యగుగాక అవనిజనుల
విఘ్నములు ముట్టి పీడించు వేళవేళ—
వాయుహతి జేసి మబ్బులు పాయునట్లు
తొలగిపోవును విను ముందు కొలుతురేని.

2

మెల్ల మెల్లగ నుర్వి నిల్లిల్లు తిరిగి
మానవుల కోర్కెలను దీర్చ మానసించి—
యెలుక నెక్కెదుగాక నీకేమి కొదవె
వాయు వేగంబుతో బోవు వాహనములు.

3

పేదభక్తులపై గల్గు ప్రీతిజేసి
కుడుములిష్టంబులని గయికొందుగాక—
కమ్మకమ్మని పంచభక్ష్యంబులొసగు
అర్థవంతులు లేరె దయానిధేయ!



ముగ్గులో వినాయకుడు
చిత్రం : శ్రీమతి ఆర్. పద్మావతి

4

బాలురుత్కంఠమై పుస్తకాల పూజ
చేయుచున్నారు నీ మ్రోల శిరము వంచి—
బొజ్జలో సర్వ విద్యలు పొదివికొన్న
ఒజ్జ! వారల దయజూడు గుజ్జువేల్ప!

5

పత్రియులలోన విరులలో పండ్లలోన
మునిగి చిరునవ్వు వెన్నెల చిలికి మాకు
కాంక్షలీడేర్పవయ్య! శృంగారగాత్ర!
పార్వతీపుత్ర! యీ తొలి పర్వవేళ.

—శనగన నరసింహస్వామి

"ఎవరూ ?" నాయుడు కేకేసాడు నిశబ్దాన్ని చీలుస్తూ.

రాయుడు ఉలిక్కిపడ్డాడు.

"ఎవరూ, ఎవరంటే ఉలుకూ పలుకూ లేదేంటి ?" మళ్ళీ నాయుడే కేకేశాడు అసహనంగా.

రాయుడు అగ్గిపుల్ల వెలిగించాడు చివ్వున.

ఆ వెలుగులో అతన్ని గుర్తుపట్టిన నాయుడు దిగ్భ్రాంతి చెందేడు.

మాటలు గాలిలో ప్రతిధ్వనిస్తున్నాయి.

గుండె గొంతుకలో కొట్టుకుంటోం..

శరీరం ఒక్కసారిగా చల్లబడింది.

పొగలోనుండి సెగలో పడ్డట్టు విచిత్రమైన స్పందన.

అవ్యక్తానుభూతి.

రాయుడి స్థితీ ఇంచుమించు అలానే ఉంది.

తనకోసమని కాకపోతే ఈ నిశ్శబ్ద నీరవంలో నాయుడు ఎందుకు ఎదురుచూస్తున్నట్టు?

మొన్నటి నీటి తగాదా మనసులో పెట్టుకొని తనపై కక్ష సాధించే సమయం కోసం నాయుడు ఎదురుచూస్తున్నాడులా ఉంది.

క్షణం పాటు గుండె కొట్టుకోవడం మర్చిపోయింది.

దిగజారుతున్న ధైర్యం కూడగట్టుకుని మరో చుట్ట వెలిగించాడు.

తనలో తానే గొణుక్కున్నాడు అస్పష్టంగా "బస్సు బాగా ఆలీసమయిందీ రోజు...."

నాయుడికేం మాట్లాడాలో తోచక "అవును" అన్నాడు బొంగురుగా.

ఇద్దరూ ఒకేలా అడుగులు వేస్తున్నారు తడబడ్తూ.

చెరువు దాటి కొంతదూరం నడిచేకా అసలైన ప్రమాదం దత్తుడి మావిడి తోపు రూపంలో ఎదురుగా నిల్చింది.

తోటలోంచి నడుస్తున్నప్పుడు ఏ ఎండుటాకు కదిలినా ఉలిక్కి పడ్తున్నారు.

ఏ పిట్ట కూతకైనా వణికిపోతున్నారు.

దత్తుడిది మూడెకరాల తోట.

పగటి పూట అందులో నడవడానికే భయం వేసేంత దట్టంగా వుంటుంది.

ఆ మధ్య ముక్కూ మొహం తెలీని ఎవరినో ముక్కలుగా నరికేసి దత్తుడి తోటలో కప్పెట్టేశారు.

దాని మీద ఎన్ని ఎంక్వయిరీలు జరిగేయని.

ఎంత హంగామా జరిగిందని!!

ఒకే వరవడిలో వాళ్ళ ఆలోచనలు సాగుతున్నాయి.

ప్రక్కన మనిషి వున్నా మాట్లాడేందుకు మాటలే కరువైనప్పటి పరిస్థితి అతి దైన్యమయినది. భగవంతుడు మనిషికి భావమిచ్చేడు. భాషయిచ్చేడు. కానీ వాటి ప్రయోజనం లేదిక్కడ.

నాయుడు, రాయుడు ఒకేసారి ఆగిపోయారు కలవర పాటుతో.

తమకి పది అడుగుల దూరంలో బూరెలమావిడి దిగువ పొదలోంచి ఏదో గుర గుర వినిపిస్తోంది.

మట్టి త్రవ్వుతున్న శబ్దంతోపాటు ముక్కుపుటాలు అదిరే గబ్బు కంపు

ఎలుగ్గొడ్డు కావాలి నిశ్చయంగా!!

పొదలో రెండు కళ్ళు మెరుస్తూ తమ వంక చూస్తున్న భ్రాంతి!

అనుకోకుండానే నాయుడి చెయ్యి గట్టిగా పట్టుకున్నాడు రాయుడు.

నాయుడి శరీరం కంపిస్తోంది సన్నగా.

ఆ పొద దాటి పల్లంలో దిగితే గానీ త్రోవ చిక్కదు.

పొద దాటాలంటే ప్రమాదం పొంచుక్కూచుంది ఎదురుగా.

గొంతులో తడారిపోయింది యిద్దరికీ.

"ఏం చేద్దాం ?" గొణిగాడు నాయుడు.

"కదలకుండా కొద్దిసేపు నిల్చో...." అన్నాడు రాయుడు.

ఇద్దరూ దగ్గరగా అతి దగ్గరగా హత్తుకుపోయి బొమ్మల్లా నిలబడ్డారు ఏ కదలికా లేకుండా.

పొదలో శబ్దం ఆగింది.

బరబరమంటూ ఏదో జంతువు బయటపడింది.

ఎదురుగా మనుషుల్ని చూస్తూనే ప్రమాదం ముంచుకొచ్చినట్లు ఉరకలు తీసింది.

కొద్ది దూరం పోయాక ఆగింది. ఆగి మోరెత్తి అరిచింది.

అది.... అది ఎలుగ్గొడ్డు కాదు.

కుక్క——

ఊరకుక్క!!

రాయుడు స్పృహ తెచ్చుకున్నాడు వెంటనే. "ఇష్-ఇష్" అంటూ రొప్పేడు.

'కుయ్యో' మని అరుస్తూ కుక్క దూరమయింది.

"దీన్తల్లిసిగదరగ — ప్రాణం అదర గొట్టేసింది వెధవ కుక్క" తేరుకున్నాడు నాయుడు.

ఇద్దరూ పగలబడి నవ్వుకున్నారు తేలిగ్గా.

# గాధావళి

## పాదచాలనం



పాదచాలనం పేరు వినగానే ఆశ్చర్యం కలుగుతోంది కదూ! అవును మరి. వివిధ సందర్భాలలో ఒకరికొకరు కరచాలనం చేసుకోవడం మన మెరుగుదుము. కానీ పాదచాలనం చెయ్యడం మనం చూసి వుండము.

బెల్జియంకు చెందిన ప్రసిద్ధ చిత్రకారుడు ఛార్లెస్‌ఫెలూ మనస్సును ఆహ్లాదపరిచే అందమైన చిత్రాలు గీసి అనన్య సామాన్యమైన పేరు ప్రఖ్యాతులు గడించాడు. ఛార్లెస్ ఫెలూ చిత్రాలకు జాతీయ స్థాయిలో బహుమతి లభించిన రోజున ఛార్లెస్. అతి వినమ్రంగా బెల్జియం ప్రభువైన రెండవ లియోపాల్‌ను సమీపించుతున్నప్పుడు సభా మందిరం హర్షధ్వానాలతో మారుమ్రోగింది. బహుమతులు అందుకునే ప్రతి ఒక్క విజేతతో కరచాలనం చెయ్యడం సంప్రదాయం. అయితే చేతులు లేని ఈ చిత్రకారునితో ఎలా కరచాలనం చెయ్యడమా అని తీవ్రంగా ఆలోచించిన రెండవ లియోపాల్ అందమైన చిత్రాలు గీసిన అతడి కుడి పాదాన్ని తన కుడి చేతితో చాలనంచేసి సభా సమున్ని చకితుల్ని చేసినాడు. సభా సదులందరూ ఒక్కపెట్టున ఆనందంగా హర్షధ్వానాలు చేశారు. ఛార్లెస్ ఫెలూ కళ్ళు ఆనందబాష్పాలతో నిండినాయి. ఆ దృశ్యం చూసిన లియోపాల్ హృదయం ఆనందంతో పులకించిపోయింది. "జీవితంలో ఏనాడూ అనుభవించని అనుభూతి ఈ పాదచాలనంతో నేను అనుభవిస్తున్నాను. ఇది నాకు గర్వకారణంగా భావిస్తున్నాను" అన్నాడు లియోపాల్.

ఛార్లెస్ ఫెలూకి చేతులు లేవు. అతను తన కుడి పాదంతోనే చిత్రాలు గీసేవాడు. "కళ తపస్సువంటిదని. దానికి బాహ్యమైన ఏ అడ్డంకి ప్రతిబంధకం కాదని. కృషి వుండి ఏకాగ్రత కలిగివున్ననాడు మనిషి సాధించలేనిది ఏదీ లేద"ని ఛార్లెస్ ఎంతో వినమ్రంగా అంటూ వుండేవాడట. తన మిత్రులతో అతను ఏనాడూ తనకు చేతులు లేవని. అంగవైకల్యం తనని కృంగదీస్తోందని– బాధపడలేదు. లేనిదాని గురించి ప్రతిక్షణం క్షోభించే బదులు వున్నదానితోనే విజయాలు సాధించగలం అనే ఆలోచన చేసిననాడు. ఆ కృషిలో మనిషి లీనం కాగలిగిననాడు ప్రతి జీవితం ఆనందమయం కాగలదు అంటాడు ఛార్లెస్. "ఛార్లెస్ ఫెలూ" అన్న పేరు తల్లిదండ్రులు అతనికి పెట్టినది. అయితే చిత్రకారుడిగా అతని పేరు పెడెపింజిట్. ఇతడు 1830వ సంవత్సరంలో జన్మించి 1900 సంవత్సరంలో మరణించాడు. ఊహవచ్చిన నాటి నుంచీ ఊహా చిత్రాలు గీయడం మొదలుపెట్టి రాను రాను ఎన్నో పరిణతి చెందిన చిత్రాలు గీశాడు. ఈయన చిత్రించిన నిలువెత్తు వర్ణచిత్రాలు దేశ విదేశాల రసికుల్ని ఆశ్చర్య చకితుల్ని చేశాయి. బెల్జియం. రష్యన్ అధినేతలు ఇతనిని ప్రభుత్వ చిత్రకారుడిగా గుర్తించి ఘనసన్మానాలు చేశారు. ఏ కొన్ని సమయాలలోనో తప్పించి. సాధారణంగా అతను ఏదో చిత్రీకరణలోనే త్రికరణశుద్ధిగా గడిపేవాడు. చేతులు లేకపోయినా పాదాలతోనే ప్రపంచ ప్రసిద్ధ చిత్రాలు గీసి అనన్య సామాన్య పేరు ప్రఖ్యాతులు సంపాదించిన ఛార్లెస్ ఫెలూ తన 70వ ఏట ఈ లోకం విడిచి వెళ్ళిపోయాడు.

— సేకరణ : మణిశ్రీ

రాయుడు తనో చుట్ట వెలిగించి నాయుడుకొకటిచ్చాడు.

నాయుడు కాదనలేదు

రెండు కొరివి దయ్యాల్లా ఇద్దరూ ముందుకి కదిలేరు.

భయం ఇద్దరినీ కలిపింది విచిత్రంగా

ఆ క్షణంలో పాత పగలు వాళ్ళ మనస్సులో రూపుమాత్రంగానైనా లేవు.

వల్లంలో దిగుతునే రాయుడు మాట కలిపేడు. "అది ఎర్రికుక్కయి పోయింది గాబట్టి బ్రతికి పోయాం. ఎలుగ్గొడ్డో. దుమ్మరగుండో అయుంటే—!!"


"మన అదృష్టం బాగుంది...."

"మనూరికి రోడ్డు లేకపోవడం వల్ల ఇంత ఇబ్బందీనూ! రోడ్డుంటే బస్సు తిన్నగా ఊళ్ళోనే ఆగేది...."

"ఎలక్ట్రీ దీపాలు కూడా వడితే మరే బెంగా ఉండదు. చీకట్లో కాలు తీసి కాలు కదపాలంటేనే భయం వేస్తోంది. మన ఉద్దానం ప్రాంతాల్లో ఎలుగ్గొడ్ల బెడద తప్పకుంది...." వంత పాడేడు నాయుడు.

"అవును. ఎలక్ట్రీ తెప్పించాలి ఎలాగైనా—"

ఇద్దరికీ రాజీ కుదిరిన క్షణాల్లోనే ఆస్పత్రి గురించి. ఎలిమెంటరీ స్కూలు భవనం గురించి. బ్రాంచి పోస్టాఫీసు గురించి. ఎల్లమ్మ సంబరం గురించి. ఊరికి మూడు మైళ్ళ దూరాన పోతున్న వంశధార కాలువను ఊళ్ళోకి రప్పించడం గురించి కలగా పులగంగా మాట్లాడేసుకున్నారు.




వాళ్ళ మాటల్లో ఊరి అభివృద్ధిపట్ల ఆసక్తి వ్యక్తమవుతోంది.

"మనం కల్సికట్టుగా పనిచేస్తేనేగాని ఊరు బాగుపడదు..."

"నిజమే ఇన్నాళ్ళూ మనకొక్కావలసిందేమిటో మర్చిపోయి బడిపిల్లల్లా కలబడ్డాం."

"జరిగిందానిగురించి ఆలోచించవొద్దు" జరగబోయేదేదో ఆలోచించాలి మనం!!"

"రేపొద్దున్న దండాసి గాడితో దండోరా ఏయించి ప్రజల్ని అమ్మోరిగుడికాడికి రమ్మని చెప్పించాలి."

"నలుగురితోనూ మాట్లాడి నట్టవుతుంది...." ఇద్దరూ స్నేహపూర్వకంగా చేతులు కలుపుకున్నారు.

ఊరికిముందస్తుగా నాయుడి కళ్ళం ఎదురయింది. కళ్ళంలో మనుషుల కదలిక.

ఊరిలోనుండి బోనెలోడి పాట లీలగా వినిపిస్తోంది.

"ఆరు రంగుల తొడుగురా-
అది మడిసిపాలిటి ముసుగురా-
తోలు బొవికలు కప్పురా—
ఈ ముసుగు బుద్ధిని మింగరా !!"

నాయుడి చేతిని విడిపించుకుంటూ రాయుడితో నెమ్మదిగా అన్నాడు. "చీకట్లో పురుగూ, పుట్రా వుంటగలవ్. చూసుకుని వెళ్ళు."

"రేపొద్దున దండాసోడికి కబురెట్టేస్తాను."

రాయుడు ఊరికేసి నడుస్తున్నాడు.

అతనికెందుకో నవ్వాలనిపించింది.

ఒకే గడ్డమీద పుట్టిన మనుషులు తామిద్దరూ.

ఇన్నాళ్ళూ, ఇన్నేళ్ళూ ఎందుకిలా మనుషుల్లా ఆలోచించలేకపోయారు !

అసలీ కక్షలకూ, కావేషాలకూ ప్రయోజనమేమిటి?

ఇరువైపులా కొమ్ముకాసినప్పుడే పాడైనా, పల్లకీ అయినా లేస్తుంది.

కాడికి రెండు ప్రక్కలా ఎడ్లని పూన్చినప్పుడే బండిచక్రం సరైనదిశలో కదుల్తుంది.

ఇంత చిన్న జీవితసత్యం ఇన్నాళ్ళు అర్థం కాకుండా పోయిందేం ?!

ఇన్నాళ్ళ దండోరా వేరు; రేపటి దండోరా వేరు!!

సంగతెల్సిందంటే జనం ధంగై పోతారు.

రాయుడు తేలిగ్గా నవ్వుకున్నాడు.

* * *

కళ్ళంలో నాయుడు నిప్పులు క్రక్కుతున్నాడు మధ్యందిన మార్తాండునిలా.

ఉరిశిక్ష పడ్డవాడిలా గురవడు తలదించుకుని మరోసారి చెప్తున్నాడు "గొడ్డు సేల్లో పడితే కొట్టక ముద్దెట్టుకుంటారేటండీ! కురమడు కొట్టినప్పుడు దాని సెర్మం రేగినమాట నిజమేనయ్యా! నానికోసమని కురవడ్ని పట్టుకొని చేతన పోయినట్టు బాదేత్తారేంటండీ?!

"ఛీఛీ, ఏం మగోళ్ళురా మీరు? ఒక్కపూట నేనూళ్ళో లేకపోయేసరికి గాజులు తొడుక్కూర్చున్నారు. ఏంటి చెయ్యాలో నేన్చెప్పేదాకా మీకు తెలీదేట్రా? పశువులు!"

నాయుడు విరుచుకపడ్డాడు తన మనుషులమీద.

కనకయ్య చెప్పింది విన్నదే తరువాయి, రాయుడి కళ్ళు ఎరుపెక్కాయి కోపంతో.

"దేవర దున్నని కొడతార్రా గాడిద కొడకులు! మా నాయిన పోయినప్పుడు దాన్ని ఇడిసిపెట్టానన్న ఇంగితమైనా లేదేటి ఆళ్ళకి!? నోరు లేని పశువుని బాదినోళ్ళని భగవంతుడైనా క్షమించడు కురవడ్ని కొట్టినందుకే చంకలు గుద్దుకుంటున్నారేట్రా, ఎర్రిపీనుగలు?! ఇంతకింత అనుభవించాలా నాయుడు! మైసూరెడ్లు సూసుకునే గద్దా ఆడికి పొగరు? ఆటి కాళ్లిరగ్గొట్టి— ఛీఛీ— అన్నీ నేనే పాయింగా చెప్పాలంటే ఎలా కుదుర్తుందిరా తింగిరెదవల్లారా!"

రాయుడు పొగలు కక్కేడు పాలికాపుల మీద.

* * *

మరోసారి 'మనిషి' మీద ముసుగు విజయం సాధించింది.

ముసుగు తొలగే మంచిరోజుకోసం ఎదురుచూద్దాం మనహా బలహీనుడైన 'మనిషి' మరేం కోరుకోగలడు గనుక!! ●

